batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

3 జూన్ 2026
బుధవారం
తాజా వార్తల సద్దిమూట



తెలంగాణ నిరుద్యోగులకు

## గుడ్‌న్యూస్..

టీజీపీఎస్సీ నుంచి మూడు ఉద్యోగ నోటిఫికేషన్లు

హైదరాబాద్, బతుకమ్మ: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు శుభవార్త అందించింది.

02

ఉగ్రవాదం కంటే

## ప్రాంతీయ వాదం ప్రమాదకరం

పాలకులను తిట్టండి, ప్రజలను కాదు

పాలకులు వేరు.. ప్రజలు వేరు

తెలంగాణలో జనసేన పోటీ చేస్తుంది

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్



02

హైదరాబాద్, బతుకమ్మ :ఉగ్రవాదం కంటే ప్రాంతీయ విద్వేష రాజకీయాలు మరింత ప్రమాదకరమని, తెలంగాణలో ప్రతి సమస్యకు ఆంధ్రప్రదేశ్ ప్రజలనే బాధ్యులుగా చూపించడం సరికాదని జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. తాను ఇప్పటి వరకు ఒక్క తెలంగాణ నాయకుడిపై కూడా విమర్శలు చేయలేదని, వివాదాలను రెచ్చగొట్టడం తన స్వభావం కాదని స్పష్టం చేశారు. ఒక రాజకీయ విశ్లేషకుడి వ్యాఖ్యలతో వివాదం ప్రారంభమైందని, ఆ విశ్లేషకుడిపై కేసులు నమోదైన విషయం మొదట్లో తనకు తెలియదని చెప్పారు. విషయం తెలిసిన తర్వాత కేసులు ఉపసంహరించుకోవాలని సూచించినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రెస్ క్లబ్‌లో సమావేశం నిర్వహించి తనపై వ్యక్తిగత విమర్శలు చేశారని ఆరోపించారు.

## రుతుపవనాల రాకలో

# జాప్యం

రైతుల్లో పెరుగుతున్న ఆందోళన

వెబ్ డెస్క్, బతుకమ్మ :దేశవ్యాప్తంగా రైతులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాల రాక మరికొన్ని రోజులు ఆలస్యం కానున్నట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. సాధారణంగా జూన్ ప్రారంభంలో కేరళ తీరాన్ని తాకాల్సిన రుతుపవనాలు ఈసారి మందగించిన కదలికల కారణంగా జూన్ 5 లేదా 6 తేదీల్లో ప్రవేశించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పులు, అలాగే వెస్టర్న్ డిస్టర్బెన్స్ ప్రభావం కారణంగా రుతుపవనాల వేగం తగ్గినట్లు వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో రుతుపవనాల పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతాంగంలో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఈ ఆలస్యం ఆందోళన కలిగిస్తోంది. విత్తనాల విత్తే సమయం దగ్గరపడుతున్నప్పటికీ తగిన వర్షాలు లేకపోవడంతో, వర్షాధార వ్యవసాయంపై ఆధారపడే రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. రాబోయే రోజుల్లో రుతుపవనాల ప్రవేశం, వర్షపాత పరిస్థితులు ఎలా ఉంటాయన్న దానిపై రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించారు.



02

# డిగ్రీతో పాటు జాబ్ ఆఫర్ లెటర్‌కు అవకాశం

## గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఏఈడీపీ ప్రత్యేక కోర్సులు



02

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ: విద్యార్థులకు డిగ్రీ విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రవేశపెట్టిన అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ కోర్సులను నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. రామ్ మోహన్ రెడ్డి తెలిపారు.

కళాశాలలో బీకాం విభాగంలో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బిఎఫ్ఎస్ఐ), సైన్స్ విభాగంలో హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ మరియు డిజిటల్ ఎలక్ట్రానిక్స్ కోర్సులను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ కోర్సులు విద్యార్థులకు విద్యాభ్యాసంతో పాటు ఉపాధి అనుభవాన్ని అందిస్తాయని తెలిపారు.

**అప్రెంటిస్‌షిప్‌తో ఉద్యోగ నైపుణ్యాల పెంపు**

ఏఈడీపీ విధానంలో విద్యార్థులు డిగ్రీ చదువుతో పాటు వివిధ పరిశ్రమలు, సంస్థల్లో అప్రెంటిస్‌షిప్ శిక్షణ పొందుతారు. దీని ద్వారా ఉద్యోగ రంగానికి అవసరమైన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలు, వృత్తిపరమైన అనుభవం పెంపొందించుకునే అవకాశం లభిస్తుంది. కోర్సు పూర్తయ్యే సమయానికి విద్యార్థులు డిగ్రీ సర్టిఫికెట్‌తో పాటు పరిశ్రమల్లో పనిచేసిన అనుభవాన్ని కూడా సొంతం చేసుకుంటారు.

ఐదవ సెమిస్టర్లో నిర్వహించే ఆరు నెలల అప్రెంటిస్‌షిప్ సమయంలో నెలకు రూ.12,000 నుంచి రూ.15,000 వరకు స్టైఫండ్ అందించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సంబంధిత సంస్థల నుంచి జాబ్ ఆఫర్ లెటర్లు పొందే అవకాశాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు.

**మూడు ప్రత్యేక ఉపాధి ఆధారిత కోర్సులు**

బి.కాం (బిఎఫ్ఎస్ఐ): బ్యాంకింగ్, ఫైనాన్స్, అకౌంటింగ్, ఇన్సూరెన్స్ రంగాలకు అవసరమైన నైపుణ్యాలతో పాటు పెయిడ్ అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పిస్తారు. కోర్సు పూర్తి చేసిన వారికి బ్యాంకులు, బీమా సంస్థలు, ఆర్థిక సేవల సంస్థలు, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.




02

పవన్ వ్యాఖ్యలపై

# పొన్నం ప్రభాకర్ ఫైర్..

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని తక్కువ అంచనా వేయొద్దు

హైదరాబాద్, బతుకమ్మ :జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో స్పందించారు. తెలంగాణను ఎవరూ తమ జాగీరుగా భావించవద్దని స్పష్టం చేస్తూ, పవన్ కళ్యాణ్ మరోసారి తన అహంకారాన్ని ప్రదర్శించారని విమర్శించారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, “తెలంగాణ ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ప్రజలు సహించరు” అని అన్నారు. ఏపీలోనే తన రాజకీయ పరిస్థితిని పవన్ కళ్యాణ్ స్వయంగా అంగీకరించారని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలు పరిపాలనా పరంగా విడిపోయినా, ప్రజలుగా కలిసి ఉండాలనే భావన తమదని మంత్రి చెప్పారు.